
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 13 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# అనుమానస్పద స్థితిలో తల్లి,కూతురు మృతి

## - మత్తులో అపస్మారక స్థితిలో పెద్దకుమార్తె





మిర్యాలగూడ,ఏప్రిల్ 12, ( ప్రజాజ్యోతి ): అనుమానస్పద స్థితిలో లో తల్లి, చిన్న కూతురు మృతి చెందగా, పెద్ద కుమార్తె మత్తులో అపస్మారక స్థితిలో ఉన్న సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డులో చోటుచేసుకుంది. స్థానికులు, తెలిసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పలనాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరం కు చెందిన గుర్రం సీతారాం రెడ్డి, రాజేశ్వరి(రాజీ )(33)లు దంపతులు. ఆగ్రో కెమికల్ జిల్లా సేల్స్ మేనేజర్ గా పనిచేస్తున్న సీతారాం రెడ్డి గత కొంతకాలంగామిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్నారు.కాగా గత రెండు రోజులుగా భర్త సీతారాం రెడ్డి వేరే ఊరికి వెళ్ళాడని సమాచారం. శనివారం సాయంత్రం



## సన్నాల ఆనందం కళ్లారా చూసేందుకే ..

# సహపంక్తి భోజనాలు...!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ): పేదవారి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ తో పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకే సహపంక్తి భోజన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రేషన్ బియ్యం లబ్ధిదారుల ఇళ్లల్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఎమ్మెల్యే అంతటివాడు తమ పేద ఇంట్లో తమతో కలిసి భోజనం చేస్తుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక పోయే వాళ్ళమని,

## అంబేద్కర్ ఆశయాలను..

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి ) అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీని అనుసరిస్తే గోచి కట్టుకోవాలని, అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు, బూటు వేసుకోవాలన్నారు. ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిందని,

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):-

మునగాల మండల కేంద్రంలో 15వ ఫైనాన్సు నిధుల నుండి విడుదలైన ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వ్యాపిస్తున్న వివిధ రకాల వ్యాధుల నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా వైద్యశాల నందు వైద్య పరీక్షలు చేయించుకొని వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు, వైద్యశాల నందు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటుకు చేస్తానని, ప్రస్తుత పరిస్థితుల్లో



## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన

# సిరిమువ్వ నాట్యలయ చిన్నారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు నృత్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో 31 మంది చిన్నారులు స్థానం సంపాదించారు.సిరిమువ్వ నాట్యాలయ గురువు కలకొండ రాము ఆధ్వర్యంలో 2023 డిసెంబర్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో కూచిపూడి మహా బృందం నాట్యంలో 4218 మందినాట్యకారుల ప్రదర్శన లో మిర్యాల

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ...

# ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయత్ర శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా భువనగిరి పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై భువనగిరి పట్టణంలో పురవీధుల గుండా తిరిగి జగదేవపూర్ రోడ్డులో గల అంజనాద్రి హనుమాన్ దేవాలయంలో సామూహిక



## హనుమాన్ విజయోత్సవ భారీ ర్యాలీ



**నాంపల్లి, ఏప్రిల్,12(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీతో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో డీజే పాటలతో నాంపల్లి పుర విధులలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో పూల వెంకటయ్య, దాచేపల్లి నరసింహ, కోట రఘు నందన్, పెద్దిరెడ్డి అనంత రెడ్డి, నాంపల్లి సంజీవ, నాంపల్లి సతీష్, జైపాల్ రెడ్డి, గంజి సంజీవ, మ హేష్‌గౌడ్, శ్రీశైలం, రమేష్, యువకులు, గ్రామ ప్రజలు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు

### -సాత్విక్‌ను విలేకరి పలుకరించగా భవిష్యత్తులో కలెక్టర్ అవుతానన్న సాత్విక్



**నిడమనూరు,ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):**గురుకుల ప్రవేశ పరీక్షలో నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామానికి చెందిన మండలి సాత్విక్ కు రాష్ట్ర స్థాయిలో 16వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. వివరాల్లోకి వెళ్లగా మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మండలి సత్యనారాయణ రామాంజమ్మ దంపతుల చిన్న కుమారుడు మండలి సాత్విక్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 16 వ ర్యాంక్, జిల్లాస్థాలో 2వ ర్యాంక్ సాధించడం తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు. మండలిసాత్విక్ ను శనివారం విలేకరి పలకరించినప్పుడు భవిష్యత్ లో ఏ అవుతావు అని అడుగగా కలెక్టర్ అవుతానని ధీమాగా చెప్పడం విశేషం. రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించి సర్వేలు గురుకుల పాఠశాలలో సీటు పొందిన సాత్విక్ ను బంధువులు,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు ,తోటి విద్యార్థులు, అభినందించారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉయ్యాల నరసయ్యను, ఈసీ మెంబర్ కానంగుల మురళి ని శనివారం కోదాడ పట్టణంలోని వేద శ్రీ ఫర్నిచర్ షోరూం వద్ద సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారి ంగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ... వామపక్ష భావజాలం ఉన్న వ్యక్తి అంచలంచెలుగా ఎదుగుతూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గా ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమన్నారు. నరసయ్య సారథ్యంలో కక్ష దారులు త్వరితగతిన న్యాయం జరిగేలా కేసులను వాదించాలని కోరారు. ఈ సి మెంబర్ మురళి సైతం భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానిక ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదశ్రీ వెంకటేశ్వరరావు, మరికంటి లక్ష్మణ్, మల్లం రమేష్, లాయర్ బెల్లంకొండ గోవర్ధన్, మల్లేష్ ,బద్రి గౌడ్, సంపేట నరేష్, వీరబాబు, గోపాలకృష్ణ బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ -పక్షం

## గానుబండ,తూర్పుగూడెం అంగన్వాడీ లలో పోషణ...పక్వాడి కార్యక్రమం



**తుంగతుర్తి, ఏప్రిల్ 12,(ప్రజా జ్యోతి)** తుంగతుర్తి ఐసిడిఎస్ పరిధిలోని గానుగుబండ మరియు తూర్పు గూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ మంగ మరియు పల్లె దవాఖాన డాక్టర్ తేజ హాజరై మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించే ఒక కార్యక్రమం అన్నారు. ఇది పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి మరియు తల్లి ,బిడ్డల ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం నిర్వహించబడుతుందన్నారు. పోషన్ పక్వాడ 2025 అనేది కేవలం అవగాహన ప్రచారం మాత్రమే కాదు ఇది పోషకాహారం ఒక తల్లి ఒక బిడ్డ ఇద్దరు ఒక సమయంలో ఒక భోజనంగా మార్చే ఉద్యమం అధునాతన సాంకేతికతతో అంగన్వాడీ కార్యకర్తలను శక్తివంతం చేయడం మరియు సంఘాలను భాగస్వామ్యం చేయడం ద్వారా భారతదేశం ఆరోగ్యకరమైన బలమైన తరం దిశగా ధైర్యమైన అడుగులు వేస్తుంది అనడానికి ఈ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బిడ్డకు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ 1000 రోజులంటే కడుపులో ఉన్నప్పటి నుండి రెండేళ్లు నిండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. మొదటి 1000 రోజుల్లో బిడ్డ బరువు, ఎత్తు అత్యంత వేగంగా పెరుగుతాయని 80 శాతం మెదడు అభివృద్ధి ఈ 1,000 రోజుల్లోనే పూర్తవుతుందని మరియు రోగనిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.. కాబట్టి గర్భిణీలుగా ఉన్నప్పటి నుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు అంగన్వాడీ పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు మొదలగు చిరు ధాన్యాలలో ఐరన్, పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరు ధాన్యాలు తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మంగ అంగన్వాడి టీచర్లు గుండగాని శోభ, బింగి జ్యోతి, పోలేపాక అంజలి ఆయాలు డి మణెమ్మ ,ఏ ముత్తమ్మ ,ఏఎన్ఎంలు టీ జయమ్మ ,కే స్వర్ణలత , ఆశా కార్యకర్తలు సిహెచ్ నాగమణి, ఎం శ్రీదేవి ,పల్లె డాక్టర్ తేజ, కిశోర బాలికలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన సిరిమువ్వ నాట్యలయ చిన్నారులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు నృత్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో 31 మంది చిన్నారులు స్థానం సంపాదించారు. సిరిమువ్వ నాట్యాలయ గురువు కలకొండ రాము ఆధ్వర్యంలో 2023 డిసెంబర్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో కూచిపూడి మహా బృందం నాట్యంలో 4218 మందినాట్యకారుల ప్రదర్శన లో మిర్యాల గూడకు చెందిన చిన్నారులు ప్రదర్శించగా శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ పరిషత్ లో జరిగిన సభలో ప్రముఖ నాట్య గురువు పసుమర్తి శేషుబాబు, వేదాంతం వెంకటశర్మ సీరియల్ ఆర్టిస్ట్ జ్యోతి రెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు మరియు గురువుకు గిన్నిస్ బుక్ రికార్డు సర్టిఫికెట్లనుఅందజేశారు. అనంతరం నాట్యగురువు కలకొండ రామ్ మాట్లాడుతూ మిర్యాలగూడకు చెందిన చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం చాలా ఆనందకరమైన విషయమని, ఇంకా విద్యార్థులు భవిష్యత్తులో మరేన్నో అవార్డులను సాధించే లక్ష్యంగా విద్యార్థులను తయారు చేస్తానని వారు అన్నారు.



గిన్నిస్ వరల్డ్ రికార్డులు స్థానం సంపాదించిన విద్యార్థులను మిర్యాలగూడ డివిజన్ డాన్స్,స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్ అభినందించారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



**యాదాద్రి భువనగిరి జిల్లా** భువనగిరి పట్టణం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయత్ర శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా భువనగిరి పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై భువనగిరి పట్టణంలో పురవీధుల గుండా తిరిగి జగదేవపూర్ రోడ్డులో గల అంజనాద్రి హనుమాన్ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ కథ ప్రవక్త సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అడికే కార్తీక్ మాట్లాడుతూ హిందూ సమాజంపై రకరకాలుగా జరుగుతున్న దాడులను హిందూ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని తిప్పికొట్టే విధంగా యువకులు సిద్ధంగా ఉండాలని హిందూ సమాజంపై దాడి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. హిందువులందరూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ మతమార్పిడులు లవ్ జిహాద్ లను గోహత్యలను జరగకుండా అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని హిందువులు ఒక శక్తిగా సమాజంలో ముందుకెళ్లి దేశరక్షణ ధర్మరక్షణలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. శోభయాత్ర సందర్భంగా భువనగిరి డిసిపి అక్షాన్స్ యాదవ్ గారు ప్రారంభస్థలం పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం హాజరై పూజలు నిర్వహించారు. బజరంగ్దళ్ యాదాద్రి జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ మాట్లాడుతూ వీరత్వం విశ్వరూపం చూపుదాం పౌరుషం పరాక్రమం ప్రదర్శించుదాం అని నినాదంతో చేపట్టిన వీర హనుమాన్ విజయ యాత్రను యువకుల శక్తి ప్రదర్శనతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భువనగిరి జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ మాతృశక్తి యాదాద్రి జిల్లా కన్వీనర్ అరుణ జ్యోతి ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్ సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు మల్లికార్జున చారి లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు సత్సంగ్ ప్రముఖ్ పెద్ద గాని శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ భువనగిరి అంజయ్య అర్చక పురోహిత జిల్లా ఆకుల అనిల్ వల్లబోజు సతీష్ రెడ్డబోయిన బాలరాజు వివిధ ప్రఖండల అధ్యక్ష కార్యదర్శులు బజరంగ్దళ్ సహ సంయోజక్ మార్క శ్రవణ్ నగర సంయోజక్ నమిలే నవీన్ బజరంగ్దళ్ కార్యకర్తలు మేకల భాను జడల అక్షయ్ అవినాష్ పూస శ్రీనివాస్ కుచ్చుల గోపి అరుణ్ కుచ్చుల రాఖి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ హిందువాహిని ఏబీవీపీ ముఖ్య కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తోజు శ్రీధర్ చారి కుటుంబానికి జనని సానుభూతి

### - శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జనని సభ్యులు

**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణానికి చెందిన కొత్తోజు శ్రీధర్ చారి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చందడం పట్ల జనని స్వచ్ఛంద సేవా సంస్థ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. శనివారం శ్రీధర్ చారి కుటుంబ సభ్యులను కలుసుకున్న జనని సేవ సభ్యులు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జననీ స్వచ్ఛంద సంస్థ తరఫున శ్రీధర్ చారి కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనని సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘటన పట్ల చింత వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శ్రీధర్ చారి కుటుంబానికి అండగా నిలిచే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పేరపు ఆనంద్ (అధ్యక్షుడు), మైదాం



భాస్కర్ (చైర్మన్), కుంతావత్ కమలాకర్ (కన్వీనర్) సభ్యులు జూకంటి సిద్దులు, జూకంటి సంపత్, ఊళ్లోజు సురేష్, బల్ల హరీష్, జూకంటి క్రిష్ణ, మద్దూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆలేరు లో ఐఎఫ్టీయూ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

### - శిక్షణ తరగతులను నిర్దేశించి మాట్లాడుతున్న ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షుడు బి ప్రదీప్



**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం కళ్యాణ మండపంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని ఐఎఫ్టీయూ జాతీయ ఉపాధ్యక్షులు బి. ప్రదీప్ ప్రారంభించారు. శిక్షణ తరగతులకు ముందు ఐఎఫ్టీయూ జెండాను ఆవిష్కరించి, కార్మికోద్యంలో వీరమరణం పొందిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా బి. ప్రదీప్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నదని అన్నారు. లేబర్ కోడ్‌ల రూపంలో కార్మిక హక్కులను హరించేందుకు కేంద్ర మోదీ ప్రభుత్వం యాజమాన్యాలకు మద్దతు ఇస్తున్నదని విమర్శించారు. శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలు కార్మికులపై దోపిడీకి దారితీస్తున్నాయని అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ పాలనను కొనసాగిస్తోందని, 73 షెడ్యూల్ రంగాల క్రమబద్ధీకరణ విషయంలో విఫలమైందని విమర్శించారు. అలాగే ప్రజాస్వామిక వాదులపై అవాంఛనీయంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. జనార్ధన్, అరుణక్క, అనురాధ, భూమయ్య, సీతారామయ్య, రాష్ట్ర కార్యదర్శులు గంట నాగయ్య, శ్రీధర్, సూర్య శివాజి, గీత, హరిత, మనక్క, భారతీ, దాసు, బ్రహ్మానందం, శివకుమార్, నరేష్, దయాకర్, సైదులు, జిల్లా నాయకులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు కళ్లెపు అడవయ్య, ఇక్కిరి సహదేవ్, బేజాడి కుమార్, బూష శ్రీశైలం, ఉరడి రామచంద్రు, మైసయ్య, సుంచు రాములు పాల్గొన్నారు.




# రాజ్యాంగ పరిరక్షణకు ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ ర్యాలీ

### ఆలేరు పట్టణంలో ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** న్యూఢిల్లీ లో బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా డా. బి. ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అవహేళన చేసిన ఘటనను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్గదర్శకాల మేరకు శనివారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 3, 4వ వార్డుల్లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించబడింది. జై బాపు, జై భీమ్, జై సంహిదాన్ నినాదాలతో నిర్వహించిన ఈ ర్యాలీలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. ఏ. ఏజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, కట్టెగోమ్ముల సాగర్ రెడ్డి, ఎమ్. డి. జైనొద్దీన్, ఎగ్గిడి శ్రీశైలం, బీజని భాస్కర్, మన్నె సంతోష్, దూడల రాజశేఖర్, అంగిడి ఆంజనేయులు, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, శేషగిరి, సిద్ధులు, కాసుల భాస్కర్, ఆలేటి పాండు, ముదిగొండ ప్రదీప్, పర్శ నరేష్, మహేష్, రుద్రవేణి మహేష్, భేటీ రఘురాములు, ఆలేటి విక్రమ్, ఇళయరాజా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష్య, కార్యదర్శులకు సన్మానం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ బార్ అసోసియేషన్ కి నూతనంగా ఎన్నికైన అధ్యక్ష్య,కార్యదర్శులు నేతి సత్యనారాయణ, భూపతి రెడ్డి లను శనివారం పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పేదలకు న్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కె అజహార్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు ఎం. ఏ. ఆరిఫ్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, జెల్లా వెంకటేశ్వర్లు,గోపి,సత్యం తదితరులు ఉన్నారు.



# వేబిడ్జి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్



**రామన్నపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ వేబ్రిడ్జి ని శనివారం సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వే బ్రిడ్జిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మునిపంపుల మాజీ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, దుబ్బాక మాజీ సర్పంచ్ గుండాల నరసింహ, నాయకులు రచ్చ రమేష్, క్రిష్ణా రెడ్డి, ధనంజయ్, శోభన్, పద్మారెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### - 350 కిలోమీటర్లు 60 గ్రామాలు యాత్ర

### - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అనే నినాదంతో 350 కిలోమీటర్లు 60 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, పెండెం రాజు, చుక్క రజినీకాంత్, ఎర్రవల్ల సాయి, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం

**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో శనివారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు బీజని జాంగీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ శేఖర్ రెడ్డి, రైతులు గాజుల దశరథ, వెంకటేష్, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

### - ఎస్ ఐ సతీష్ రెడ్డి



**హాలియా,ఏప్రిల్12(ప్రజా జ్యోతి) :** భారీ వాహనాలైన లారీలు ట్రాక్టర్లు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అతికించుకోవాలని హాలియా ఎస్ ఐ సతీష్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణ శివారులోని వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీ వద్ద స్పెషల్ డ్రైవ్ చేపట్టి ట్రాక్టర్ యజమానులకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ట్రాక్టర్లకు స్టిక్కర్ లు అతికించారు. ప్రమాదాలను నివారించేందుకు రేడియం స్టిక్కర్లు ఎంతో తోడ్పడతాయని చెప్పారు. రేడియం స్టిక్కర్ లేని వాహనదారులు రేడియం స్టిక్కర్ల దుకాణంలో తీసుకోని అతికించాలని సూచించారు. లోడింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లేనట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వలిగొండ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలోని ఆరూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మొగిలిపాక, జంగారెడ్డిపల్లె, అప్పారెడ్డిపల్లె, గురునాద్ పల్లి, గంగాపురం, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి గ్రామాలలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ చిట్టెది వెంకట్ రాం రెడ్డి, డైరెక్టర్లు జడిగే బుచ్చయ్య, గన్నెబోయిన నర్సింహా, మల్లేశం, ఆవుల స్వామీ, పద్మ, లక్ష్మమ్మ, మత్స్యగిరి, నాయకులు బండారు నారసింహ రెడ్డి, బండి రవి, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## సత్వరం తెల్ల కార్డులు ఇవ్వాలి



**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):** ప్రగతి పదం సకల జనుల హితం మన ప్రజా ప్రభుత్వం అన్నటువంటి ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న పేద ప్రజలకు కొత్త కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదు అసలే నిత్యవసర ధరలు వి ఎ రీ త ం గా పెరిగిపోతున్నాయి. ఎంతో ఆశగా ఎదురుచూసే నిరుపేదలు సన్న బియ్యం కొరకు ఎదురుచూస్తున్న ప్రభుత్వం పరిశీలన పేరుతోనే కాలం వెళ్లిబుచ్చుతుంది. ఎన్నోవ సార్లు దరఖాస్తులు చేస ుకొని పరిశీల పేరుతో కాలం వృధా చేయకుండా అందరికీ తెల్ల కార్డులతో పాటు నిత్యవసర సరుకులు కూడా గత ప్రభుత్వాల మాదిరిగా అందించాలి. ఇట్లు సయ్యద్ బషీరుద్దీన్ సామాజిక ఉద్యమకర్త లక్ష్మీపురం కాలనీ కోదాడ 9948327895

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):**కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి జాతర మహోత్సవం సందర్భంగా రంగనాయక స్వామి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. వీటిలో మొదటి బహుమతి జంగం మౌనిక, రెండవ బహుమతి పూరం శెట్టి లత, మూడవ బహుమతి బండారి త్రివేణి, నాలుగో బహుమతి సోమవరపు రాజేశ్వరి, 5వ బహుమతి కంపసాటి మానస లకు దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపసాటి నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### -రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి

**హుజూర్ నగర్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి అని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి అన్నారు. శనివారం రైతు సంఘం సమావేశం లో పట్టణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రేపాకుల మురళి అధ్యక్షత న జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు వరి కోతలు పూర్తి కావస్తున నేటి వరకు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభం కాలేదు అని అన్నారు. మిల్లర్లు వారికి ఇష్టం వచ్చిన రేటుకు ధాన్యం ను కొనుగోలు చేస్తూ రైతు లను మోసం చేస్తున్నారు అని అన్నారు. కౌలు రైతు ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మాట్లడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవటం తో రైతులు దళారులు ను ఆశ్రయిస్తున్నారు అని అన్నారు. ముఖ్యంగా కౌలు రైతులు తక్కువ ధరకే ధాన్యం ను దళారులకు అమ్మి నష్ట పోతున్నారు అని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకుల చిన్నం వీర మల్లు, పాశం



వెంకట నారాయణ, రేపాకుల వీరస్వామి, దుగ్గి వేణు , పంగ వెంకటి, వెంకటేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బాటలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం



**నాంపల్లి, ఏప్రిల్,12(ప్రజా జ్యోతి):**బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యమని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లిలో టీచర్స్ విత్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం జూన్ మాసంలో ప్రారంభమవుతున్నందున బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వం ఆదేశించినట్లు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులు కల్పిస్తున్న వసతుల గురించి గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రజలకు వివరించి, తద్వా వచ్చే విద్యా సంవత్సరరం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి ముందస్తుగానే ప్రత్యేక సమావేశం కాంప్లెక్స్ స్థాయిలో ఏర్పాటు చేయటం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి సతీష్ రెడ్డి ఉన్నత పాఠశాల మస్ట్ ఫెలో హైస్కూల్ ఉపాధ్యాయులు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి

### - ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి



**భువనగిరి,ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** శనివారం రోజున కేంద్రంలో నీ బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన,నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దుచేయాలని సిపిఎం జిల్లా కార్యాలయం,సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ,సభ్యులు కొండమడుగు నరసింహ,అధ్యక్షతన చర్చ గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి,హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన,నూతనవక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని దేశంలోని ఏ మత ప్రజలైనా తమ ధార్మిక వ్యవహారాల కోసం తాము సొంతంగా,నిర్వహించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్,21 ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం రాజ్యం కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధమని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తు న్నామని అన్నారు. దేశంలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాల,వక్ఫ్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసమే కొత్త చట్టాన్ని తీసుకు వచ్చారని ఒక చట్టాన్ని చేసే ముందు సంబంధిత సమాజంలో ఉన్నటువంటి మేధావులను,ఇతర వర్గాలను సంప్రదించి వారి అభ్యున్నతి కోసం చట్టం చేయవలసిన కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఒక మతాన్ని అనగదొక్కే,ఉద్దేశంతో ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని వారు అన్నారు. పేద ముస్లిం అభ్యున్నతి కోసం తెచ్చామని చెప్పుకుంటున్న బిజెపి పాలకులు,దేశంలోమైనార్టీల సామాజిక స్థితి అట్టడుగు స్థాయిలో ఉందని దళితులు ఆదివాసీల కంటే ఘోర మైనటువంటి పరిస్థితులలో మైనార్టీలు జీవిస్తున్నారని చెప్పిన జస్టిస్ సచార్ కమిటీ నివేదికను బుట్ట దాఖలు చేసిన ఈ పాలకులు మైనార్టీల అభ్యున్నతి కోసం కొత్తచట్టం తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పోటీ చేసిన పార్లమెంట్ సీట్లలో ఒక్కముస్లింకు,కూడా పోటీకి నిల్పని ఈ మత తత్వ పాలకులు ముస్లింల అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నామని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, ప్రముఖ న్యాయవాది ఎం.ఏ. రహీం,మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాల నుండి అధికా రంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం ముస్లింలను బూచిగా చూపి తమ పబ్బం గడుపు కుంటున్నారని మండి పడ్డారు. దేశంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాలుం టాయని నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందని ప్రపంచం లోని 124 దేశాలలో ఆకలి సూచిలో భారతదేశం అట్టడుగున, 104 వ స్థానంలో నిలిచిందని దేశమంతా కార్మికులు కర్షకులు పేదలు అన్నము రాజమచంద్రా అని అల్లాడుతున్న పరిస్థితులలో తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకోవడం కోసం దేశ ప్రజల ఆలోచన బిజెపి పరిపాలన వైఫల్యాలపై పడకుండా ఉండడం కోసం నిరంతరం దేశంలో ఏదో ఒకచోట మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం బిజెపి పాలకులు చేస్తున్నారని ఇది గ్రహించి భవిష్యత్తులో బిజెపికి దేశంలోని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ పరిస్థితులను మరిపించడం కోసం ఆర్టికల్ 370 35%ఖ% త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను చేసి ఇప్పుడు వక్స్ చట్టంపై పడ్డారని కార్పొరేట్ గా తొత్తు నరేంద్ర మోడీ ప్రభుత్వం భూములను చూస్తుందని దేశంలోని ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు ముస్లిం సమాజానికి అండగా నిలిచి ఈ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని కేంద్రంలోని బిజెపిప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధబట్టు రామ చంద్రయ్య,ఏశాల అశోక్, మాటూరి,బాలరాజు,మైనారిటీ నాయకులు అజీమ్,ఇక్బాల్ చౌదరి,షేక్ మీరా,శేక్ మజహర్ బబ్లు,లయీక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతూర్లో.... 'పెద్ద 'న్నకు ఘన స్వాగతం

## - ఎమ్మెల్సీ అయ్యి వచ్చిన శంకర్ నాయక్ కు తండాలో జననీరాజనాలు







**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):** ఊహ తెలిసిన కానుంచి కాంగ్రెస్ జెండా మోసిన నాయకుడతను.... నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవ చేసి అందరిచేత మా శంకరన్న అని ఆప్యాయంగా పిలిపించుకున్న నేత... పార్టీ కష్ట కాలంలో ఉన్నా కార్యకర్తలకు ధైర్యంగా వెన్నంటి ఉండి పార్టీ నడిపిన శ్రామికుడతడు... పార్టీ విధేయతతో ఎమ్మెల్సీగా ఎన్నికై మొట్టమొదటి సారిగా శనివారం సొంత గ్రామానికి చేరుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు తండాల ప్రజలు జయ జయ ద్వానాలతో, నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు. దామరచర్ల మండలంలోని కేతావత్ తండాకు చెందిన శంకర్ నాయక్ విద్యార్థి దశనుండే ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా అంచెలంచెలుగా ఎదుగుతూ మండల పార్టీ అధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు ఎంపీపీగా జడ్పిటిసిగా గెలుపొంది ప్రజల ఆదరాభిమానాలు చురగొన్నారు. పదేళ్లు అధికారానికి దూరమైన పార్టీకి అండగా, కార్యకర్తలకు దన్నుగా నిలబడ్డారు. జానారెడ్డి శిష్యులలో ముఖ్యుడిగా పేరుగాంచిన శంకర్ నాయక్ ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా కేతా వత్ తండకు విచ్చేశారు. ముందుగా తల్లిదండ్రులు వీర్య నాయక్,హషా ల సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కొత్తపేట తండాలోని ఆంజనేయ స్వామిని దర్శించుకుని కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూద్యా తండా, గోనియా తండా బుడియాబాపు ఆలయాన్ని దర్శించుకున్నారు. పెద్ద తండా, బాల్య తండా లలో మాతృ సాత్ ఆలయంలో పూజలు చేశారు. కేజేఆర్ కాలనీలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో కార్యకర్త ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. దంజ్యతండా, కేతవత్ తండాలలో పద్ది యాడి పెద్దమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. శంకర్ నాయక్ కు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో,కోలాటాలతో తండా వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం బడుగు బలహీన వర్గాల కోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల అభివృద్ధి కోసం పెద్దల సభలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# సన్నాల ఆనందం కళ్లారా చూసేందుకే సహపంక్తి భోజనాలు...!

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):** పేదవారి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ తో పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకే సహపంక్తి భోజన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రేషన్ బియ్యం లబ్ధిదారుల ఇళ్లల్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఎమ్మెల్యే అంతటివాడు తమ పేద ఇంట్లో తమతో కలిసి భోజనం చేస్తుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక పోయే వాళ్ళమని, కానీ సన్న బియ్యంతో కడుపునిండా తింటున్నామన్నారు. నెలకు 1500 నుంచి 2000 రూపాయల వరకు ఆదా అవుతుందని ఎమ్మెల్యే కు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఇక్కడికి వెళ్లిన ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారని, సన్న బియ్యం పంపిణీ తో ప్రజా పాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుండటం గర్వకారణంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, గడచిన ఏడాదిన్నర కాలంలో ఎన్నో హామీలను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# తిరునగరు గంగాధర్ సేవలు చిరస్మరణీయం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీకి,మిర్యాలగూడ పట్టణానికి స్వతంత్ర సమరయోధుడు సీనియర్ కాంగ్రెస్ నేత తిరునగరు గంగాధర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు. శనివారం గంగాధర్ జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద వున్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ల ఆవిష్కరణ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి ):** బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రజోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్లను శనివారం మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 ఏళు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న పార్టీ రజతోత్సవాన్ని ఏప్రిల్ 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టాడున్నారని అన్నాడు. ఈ సభకు మిర్యాలగూడ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పార్టీ కార్యక్రమం పై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని శ్రేణులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి. మాక్దూమ్ పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, అయిల వెంకన్న, తలకొల శ్రీధర్ రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, రమావత్ బీమ్లు నాయక్, యర్రమళ్ళ దినేష్, గుడిసె దుర్గా ప్రసాద్,లింగంపల్లి చీర0జీవి,గుండెబోయిన చందు యాదవ్, శిరసనగండ్ల ఈశ్వర్ చారి,పందిరి వేణు, కొమ్మన పట్టాభి రామ్,చీరుమామిల్ల వేణుగోపాల్ రావు, మండలోజు సైదా చారి తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ నుండి లీగల్ స్టడీస్ పిహెచ్ డి పట్టా

## హైకోర్టు న్యాయవాది ప్రసాద్ సగరపుకు డాక్టరేట్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ప్రజా సంగ్రామం తెలుగు దినపత్రిక సంపాదకులు ప్రసాద్ సగరపు శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ ద్వారా లీగల్ స్టడీస్ పిహెచ్ డి గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టం,న్యాయం,న్యాయ వ్యవస్థ లీగల్ స్టడీస్ పిహెచ్ డి (హాన్స్) అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. న్యాయం అనేది సమాజంలో ప్రజల ప్రవర్తనను నియంత్రించడానికి,రక్షించి న్యాయం అందించడానికి ఉపయోగించే నియమాలను సూచిస్తుందన్నారు. చట్టం,న్యాయం గురించి చదువుకోవడం లేదా అధ్యాయనం చేయడం రానున్న రోజుల్లో సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లీగల్ స్టడీస్ ఒక వ్యక్తికి చట్టం,న్యాయం గురించి అవగాహన కల్పిస్తుందన్నారు. చట్టం,న్యాయం గురించి మరింత తెలుసుకోవడానికి చట్టం,న్యాయంపై ఆధారపడి ఉన్న వివిధ వృత్తులు పరిశోధనకు కూడా సహాయ పడుతుందన్నారు.

# అంబేద్కర్ జయంతి ను విజయవంతం చేయండి

## అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుమల్ల రాములు




**మఠంపల్లి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో ఈనెల 14వ తారీఖున మెయ ఎన్ రోడ్డుమీద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏసుమల్ల రాములు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు అంబేద్కర్ వాదులు అంబేద్కర్ అభిమానులు అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఈనెల 27న వరంగల్ సభకు ఊరూరా దండులా కదలాలి

**-బిఆర్ఎస్ చరిత్రలో అతిపెద్ద సభలో మనమూ భాగమవ్వాలి**

**- కేసిఆర్ సైన్యాన్ని చూసి ప్రతిపక్షం గుండెలు అదరాలి**

**- ఒంటెద్దు నరసింహారెడ్డి**



**మఠంపల్లి ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ... బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన వరంగల్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రతీ ఒక్క కార్యకర్త తరలివచ్చేలా బిఆర్ఎస్ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఈనెల 14న మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హుజూర్నగర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంనకు విచ్చేయుచున్నారని, అట్టి సమావేశానికి మండలంలోని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల సభకు హుజూర్నగర్ నుండి వేలాదిగా తరలిరావాలని, బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రజలకి తెలియజేసే విధంగా సభకు తరలి రావాలని, ఎన్ని కుట్రలు చేసిన వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం ఛలో వరంగల్ పోస్టర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో ఒంటెద్దు నరసింహారెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈసమావేశంలో మండల బిఆర్ఎఫ్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇస్లావత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య అశోక్ నాయక్, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, సైదమ్మలు, సీనియర్ నాయకులు కోట నాయక్, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు, మండల ఉపాధ్యక్షులు ఇరిగేల వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీ నరసింహ రాజు, టీక్యా నాయక్, బాణోతు పాండు నాయక్, మండల యువ నాయకులు పరాశరం అయ్యప్ప, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, వీరంరెడ్డి వీరారెడ్డి, మామిడి శ్రీను, కంబాల మురళీ, బత్తులసైదయ్య, కాంతారావు నాయక్, మాజీ ఎంపీటీసీ నాగు నాయక్, మాజీసర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచులు జాల కిరణ్ యాదవ్, చిన్నపంగు రాజీవ్, మసీద్ కమిటీ అధ్యక్షులు హఫీజ్ పఠాన్ ఖాన్, సీనియర్ నాయకులు కొండేటి సుధాకర్ రెడ్డి, సాముల పుల్లారెడ్డి, కంచాల శ్రీనివాసరెడ్డి, రామాంజి రెడ్డి, వల్లపుదాసు సురేష్ గౌడ్, యూత్ అధ్యక్షులు ఐతగాని వీరబాబు, బీసీ మండల నాయకులు నరాలశెట్టి గోపి, ఆరల నాగరాజు, కస్థాల మట్టయ్య ఆరల వీరస్వామి, మైనార్టీ నాయకులు షేక్ రహీం, భూక్యా బాబు నాయక్, కందుల కిరణ్, గోపి మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూలీలందరికీ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలి.

**- ములకలపల్లి రాములు డిమాండ్**



**మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):-** జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలందరికీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మునగాల మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వ్యవసాయంలో యంత్రాలు వచ్చిన తర్వాత కూలీలకు పనులు దొరక వలసలు పోతున్నారని వలసల నివారణ కోసం యుద్ధ ప్రాతిపదికన ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని ఆయన అన్నారు ఉపాధి హామీ చట్టంలో వంద రోజులు కాకుండా సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలని రోజు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన అంశాలు నేటికీ అమలు జరగట్లేదని చట్టంలో ఉన్న అంశాలన్నీ అమలుకు ప్రభుత్వం పూనుకోవాలని ఆయన అన్నారు పని ప్రదేశంలో టెంటు మంచినీటి సౌకర్యం పారలు గడ్డపారలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగా జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిన్నెర వెంకన్న వెంకటయ్య ఉపాధి మెట్లు తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**మునగాల ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో 15వ ఫైనాన్సు నిధుల నుండి విడుదలైన ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వ్యాపిస్తున్న వివిధ రకాల వ్యాధుల నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా వైద్యశాల నందు వైద్య పరీక్షలు చేయించుకొని వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు, వైద్యశాల నందు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటుకు చేస్తానని, ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ ప్రమాదకారిగా తయారైందని ప్రతి ఒక్కరు క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు, గతంలో పోస్టుమార్టం ఇక్కడే జరిగేదని, ఇకముందు కూడా ఇక్కడే జరిగే విధంగా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, జాతీయ రహదారి వెంటఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ వైద్యశాల నందు భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు(24 గంటలు వైద్యం) అందించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ కోటాచలం, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్లు రవీందర్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, మరియు వైద్యశాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు "పెండింగ్ వేతనాలు చెల్లించాలి"

**- సిపిఎం డిమాండ్**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** ఉపాధి హామీలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు గత కొన్ని రోజుల నుండి కూలి డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం వహిస్తుందని వెంటనే కూలీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామంలో గ్రామంలో పనిచేస్తున్నకూలీల పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో వారి సమస్యలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్నరు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మండల కమిటీ సభ్యులు కోట అశోక్ సిపిఎం నాయకులు కోట రమేషు చుక్క రజినీకాంత్ బూరుగు నరసింహ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఇద్దరు మంత్రులు ఉన్నా ఉమ్మడి జిల్లా విద్యార్థులకు న్యాయం జరగడం లేదు**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడుతుందని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల జీవితాలుగా మారిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు యువకులు అండగా ఉంటామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి ఎక్కినంక విద్యార్థుల ను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. విద్యార్థుల తీరియంబర్స్మెంట్ విషయంలో విడతలవారీగా విడుదల చేస్తామని చెప్పి నేటికీ కూడా ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యార్థులు ఫీజు రి%శీ%బర్స్ మెంట్ విడుదల విషయంలో వెనకంజ వేయటంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. మిగతా జిల్లాల మంత్రులు సగానికి పైగా ఫీజులు విడుదల చేయించుకున్నారు. కానీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న విద్యార్థులకు ఒక పైసా కూడా విడుదల చేయించకుండా వారి పబ్బం గడుపుకుంటున్నారని వారన్నారు. డిగ్రీ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు సెమిస్టర్ పరీక్షలను, ప్రాక్టికల్స్ వాయిదా వేశారు. అయినా ప్రభుత్వానికి, ఉమ్మడి జిల్లా ఇద్దరు మంత్రులకు, ఇటు అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రుల స్థానిక ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడించడానికి కూడా వెనకాడబోమని వారు హెచ్చరించారు.



# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా మండల ప్రజలకు భక్తులకు నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం తిరుమలగిరి మండలంలోని బోయగూడెం (అశోక్ నగర్) గ్రామం నందు గర్కనేట్ తండా వాసులు, తండాలో నూతన సీతారావ ాంజనేయ స్వామి దేవస్థాన ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా హనుమాన్ మాలధారణ ధరించటం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా కోటిరెడ్డి స్వాములకు శాలు వాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ హన ుమంతుడి అనుగ్రహం కలగాలని, హనుమంతుని దయతో ప్రతి ఒక్కరూ జీవితాలు విజ్ఞానంతో నిండి ఉండాలని ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి, హనుమంతుని కృప ఎల్లపుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, కొత్తపల్లి పి.ఏ.సి.యస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్, మాజీ సర్పంచ్లు రంగాసాయి నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఉప సర్పంచ్ కిషోర్ నాయక్, లాలు నాయక్, రవీంద్ర చారి, మరియు తండా పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి )** అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీని అనుసరిస్తే గోచి కట్టుకోవాలని, అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు, బూటు వేసుకోవాలన్నారు. ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిందని, ఆమె ఎవరో కాదు నా సతీమణి అని అన్నారు. భార్యా పిల్లలను కూడా పట్టించుకోకుండా ఈ సమాజం కోసం పాటుపడ్డ మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తల్లి పేరు సక్వాల్ నా బిడ్డ పేరు పెట్టుకున్నానని, అంబేద్కర్ సతీమణి తీవ్రమైన పేదరికాన్ని ఎదుర్కొంటూ ఆయనకు సహకరించిందని, మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ నెల నని , అందరూ అంబేద్కర్ మాలలు వెయ్యాలని అన్నారు. మాదాపూర్ గ్రామంలో పుట్టినందుకు గ్రామం గర్వపడే విధంగా బతికినానని, మందకృష్ణ మాదిగ అన్నట్లు నేను దళిత అల్లుడ్ని అని అన్నారు. ప్రతి ఇంటికి జై భీమ్ అని రాసి ఉండాలని, హెలిక్యాప్టర్ నేను ఎక్కితే వాళ్ల కళ్ళు మండినాయని, హెలిక్యాప్టర్ నే కొంటానని చెప్పినానని అన్నారు. మాదాపూర్ గ్రామ తలరాత మార్చి చూపిస్తానని, అంబేద్కర్ ను ఓడ గొట్టిన అణగారిన వర్గాల కోసమే బతికిండని, అంబేద్కర్ జయంతి దుర్గమ్మ పండుగ చేసినట్లు చేయాలని, మీరు వేసిన తెల్ల బట్టలు ఇట్లనే కనిపించాలన్నారు. మన మహనీయుల చరిత్రలను తర్వాత తరాలకు అందించాలని కోరుకుంటూ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**



**హుజూర్ నగర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** దేశానికి ప్రాణం వంటిది లౌకిక తత్వమని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని
సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు కోరారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హుజూర్ నగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలతో దేశ ప్రజలలో విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజకీయాలకు మతం రంగు పూయకూడదని భారతదేశం పూర్వకాలం నుండి అనేక మతాల సమ్మేళనంగా అన్ని వర్గాల ప్రజల ప్రత్యేకతలను గౌరవించుకుంటూ కాపాడుకుంటూ వస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు ఇబ్బందులు కలిగించే బిజెపి ప్రభుత్వ చర్యలను, చట్టాలను సిపిఐ ఖండిస్తుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే చర్యలను మాత్రమే సిపిఐ సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తే సిపిఐ పార్టీ లౌకిక తత్వ పార్టీలతో కలిసి ఉద్యమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, జక్కుల శ్రీను, సత్యావతి, రవీందర్ రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ పి.పరమేష్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రిపోర్టర్ పల్లా పరమేష్ ఉగాది పురస్కారం అందుకున్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్టం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల ఉత్తమ జర్నిస్టులకు ఉగాదిపురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. అక్షర అస్త్రాలతోసమాజాన్ని చైతన్య పరిచే బృహత్తర బాధ్యతను నిర్వహిస్తున్న పాత్రికేయులను తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 37విభాగాలలో 100 మంది జర్నలిస్టులను ఎంపిక చేసి జర్నిలస్టులకు ఉగాది పురస్కారాలు అందించారని ఆయన విలేకరులకు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో 48వ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, అబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అతా నిజాం బాబా, ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఈదా శ్యామలరెడ్డి చేతుల మీదుగా షీల్డ్, శాలువతో సన్మానించడంతో పాటు 5వేల చెక్ ను పరమేష్ అవార్డుతో పాటు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమను గుర్తించి ఎంతో ప్రేమతో ఉగాది పురస్కారం అందించటంతో పాటు ఆర్థికంగా ఐదు వేల చెక్ అందించటం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్టంలో తను మన సూర్యాపేట నుండి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు, ఉపాధ్యక్షులు పొన్నెకంటి శ్రీనివాసాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలెంపాటి శ్రీనివాసారావు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరమేష్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రామిక వర్గ రాజ్యస్థాపనే లక్ష్యం

**-సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం... ప్రభుత్వ రంగ రిజర్వేషన్లు కాపాడాలి... కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలి.. హెచ్ యు సి, ఫార్మా, రామోజీ భూములపై ముఖ్యమంత్రి స్పందించాలి దేశంలో శ్రామిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని, సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం %స్త్ర%చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుండి 14 వరకు క్షేత్రస్థాయి వరకు సామాజిక అధ్యయన యాత్రలు చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మత, కుల గర్షణలు, మహిళలపై దాడులు పె చ్చరిల్లిపోయాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మనువాద, కార్పొరేట్ విధానాలను అనుకూలంగా బిజెపి పనిచేస్తుందని విమర్శించారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి నుండి ఈ నెల 14 అంబేద్కర్ వర్ధంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో అధ్యయన యాత్రలు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా కులగణ న చేపట్టాలన్నారు. రాష్టంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన దానిపై కేంద్రం పెదవి ఇప్ప డం లేదన్నారు. రాష్టంలో ఉన్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఇక్కడ ఒక మాట, అక్కడ ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై పెను బారాలు మోపారన్నారు. గ్యాస్ ధరల వల్ల 7300 కోట్ల భారం, పెట్రోల్ ,డీజిల్ వల్ల 73 వేల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి, టెలికం, విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుంద న్నారు. ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లను నిరుపేయ %శీ%గా మారిపోతున్నాయని, వాటిని కాపాడుకోవాలన్నారు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక్క రైల్వేలోనే 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని బర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చి నేటికీ అమలకు నోచుకోలేదన్నారు. హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములు విషయంలో బిజెపి ఎంపీల పాత్ర ఉందని వార్తలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం దానిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఫార్మా భూములకు సంబంధించి రైతులకు ఇచ్చిన హామీలు ప్రతి రైతుకు 120 కుంటల భూమి, ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని ఆహామీని, 2013 చట్ట ప్రకార నష్టపరిహారం అందించిన తర్వాతే ముందుకు పోవాలని సూచించారు. హెచ్ యు సి, ఫార్మా, రామోజీ భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశానికి ముందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, మల్లు లక్ష్మిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ , పులుసు సత్యం, నాయకులు వట్టెపు సైదులు, పోషణ బో యిన హుస్సేన్, వజ్జె శ్రీను, యాదగిరి, చినపంగి నరసయ్య, నెమ్మాది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో తల్లి, కూతురు మృతి

**-మత్తులో అపస్మారక స్థితిలో పెద్దకుమార్తె**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12, ( ప్రజాజ్యోతి ):** అనుమానస్పద స్థితిలో లో తల్లి, చిన్న కూతురు మృతి చెందగా, పెద్ద కుమార్తె మత్తులో అపస్మారక స్థితిలో ఉన్న సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డులో చోటుచేసుకుంది. స్థానికులు, తెలిసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్టం లోని పలనాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరం కు చెందిన గుర్రం సీతారాం రెడ్డి, రాజేశ్వరి(రాజీ )(33)లు దంపతులు. ఆగ్రో కెమికల్ జిల్లా సేల్స్ మేనేజర్ గా పనిచేస్తున్న సీతారాం రెడ్డి గత కొంత కాలంగా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కాగా గత రెండు రోజులుగా భర్త సీతారాం రెడ్డి వేరే ఊరికి వెళ్ళాడని సమాచారం. శనివారం సాయంత్రం ఇంటికి చేరుకున్న అతను ఇంట్లో పరిశీలించగా భార్య రాజేశ్వరి ఒక గదిలో ఉరివేసుకొని మృతి చెంది ఉండగా, ఆమె చేతి మణికట్టు కూడా కోసి ఉన్నట్లు గుర్తించారు. మరొకదిలో చిన్న కుమార్తె వేదశ్రీ (13) గొంతు కోసిన గాయాలతో చనిపోయి ఉంది. మరో గదిలో 9వ తరగతి చదువుతున్న పెద్ద కుమార్తె మత్తులో అపస్మారక స్థితిలో పడి ఉంది గమనించిన సీతారాం రెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, పోలీసుల సంఘటన స్థలానికి చేరుకుని మృతికి సంబంధించిన వివరాలను సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదు. పెద్ద కుమార్తె మత్తు వీడితేనే ఈ మృతికి సంబంధించిన విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు.

